★ చనిపోయినట్లు ఏ ఒక్కరూ గుర్తించక పోవడం కన్నా ఘోరమైన అవమానం మరొకటి లేదు — లిప్మాన్స్

# రసగంగ

## చేత మల్లేశ్వర రావు

ద నెక్స్ట్ అయిటమ్ ఈజ్ ఎ ఫ్లాట్ సాంగ్ బై జద్వన్ బాబు" మైకులో శ్రీనివాస్ గొంతు ఖంగుమంది.

అంతవరకూ సందడిగా వున్న వాతావరణం ఒక్కసారిగా నిశ్శబ్దాన్ని సింగారించుకుంది?

ఆ ఓపెన్ ఎయిర్ థియేటరులో గాలి కూడా చప్పుడు చెయ్యడం లేదు ఎక్కడ చూసినా పిన్ డ్రాప్ సైలెన్స్!!

ఇరవై రెండేళ్ళ జద్వన్ డయాస్ మీద కొచ్చాడు. డయాస్‌కి చివరిగా ఓ పెద్ద బేనరు దాని మీద-

"స్టోర్స్ దే

ఇంజనీరింగ్ కాలేజ్

అనంతపురం అన్న అక్షరాలు ట్యూబు లైటు కాంతిలో అందంగా కనిపిస్తున్నాయి.

ఓ అయిదు సెకెన్ల సేపు మురళిని శృతి చేసుకున్న తర్వాత మైకులో చెప్పాడు జద్వన్ "సిరివెన్నెల చిత్రంలోని విరించినై విరచించితిని అన్న పాట!"

ఆడియన్స్ అందరి మొహాల్లోనూ ఆదో రకమైన ఆరాటం! ఆణుచుకోలేని కుతూహలం!

జద్వన్ చేతిలోని మురళి జీవం పోసుకుంది....

అతని చేతి వ్రేళ్ళు రాగాని కనుగుణంగా అతి వేగంగా కదులుతున్నాయి..

ఆ రాగాన్ని వింటున్న వాళ్ళు మరి చూపులు మరల్చలేదు. అందం మొహాల్లోనూ ఏవో మధుర లోకాల్లో తేలుతున్న భావం అతి స్పష్టంగా కనిపిస్తోంది!

అంత వరకూ స్తబ్దుగా వున్న గాలి కూడా ఆ రాగానికి పరవశించినట్లయింది. ఆ పాటని తన గుండెల నిండా నింపుకుని దూర దూర తీరాలకు సాగిపోతోంది!

అయిదు నిముషాల తర్వాత-

పాట ఆగిపోయింది!

అలసి పోయిన. అతని మురళి విశ్రాంతి తీసుకుంది?

కర్తవ్యం గుర్తొచ్చిన ప్రేక్షకులు హృదయపూర్వకంగా చప్పట్లు కొట్టారు.

మరో పది నిముషాల తర్వాత ప్రోగ్రాం అయిపోయింది.

సిరివెన్నెల పాటనే తలుచుకుంటూ ఎవరిళ్ళకు వారు తరలి పోయారు ప్రేక్షకులు.

* * *

"జద్వన్ బాబు మీరేనండీ?"

బ్రష్ మీద పేస్ట్ వేసుకోబోతున్న వాడల్లా టక్కున ఆగి ఆ ప్రశ్న వచ్చిన దిక్కు వైపు చూశాడు జద్వన్.

డోర్ కి అడుగు దూరంలో పదేళ్ళ కుర్రాడు నిలబడి వున్నాడు!

"ఔను నేనే!" అన్నాడు జద్వన్ బ్రష్ పక్కకి పడేసి కుర్రాడి దగ్గరకొస్తూ.

"మా అమ్మ మీకీ లెటరు యిమ్మంది" అంటూ ఓ కాగితం యిచ్చి యిచ్చినంత వేగంగానే తుర్రున పారిపోయాడా కుర్రాడు.

జద్వన్ కళ్ళల్లో ఆశ్చర్యం!!

ఆ కుర్రాడెవరో ఈ కాగితం ఏమిటో అతనికి అర్థం కావటం లేదు.

కాగితం విప్పి మెల్లగా చదవసాగాడు....

జద్వన్ బాబు గారికి,

రాత్రి మీ పాట విన్నాను. అప్పట్నుంచీ ఎందుకో మీతో మాట్లాడాలనిపిస్తోంది. మీరేమీ అనుకోకపోతే రాత్రి 9 గం॥లకు మా యింటికి రాగలరు. (యింటి నెం: బి/14. స్టాఫ్ క్వార్టర్స్)

మీ రాక కోసం చూస్తూ
మీ
అభిమాని

లెటరు చదివిన జద్వన్ మరింత ఆశ్చర్య పోయాడు.

స్టాఫ్ క్వార్టర్స్ లోని బి/14 అనేది మెకానికల్ ప్రొఫెసర్ చిదానందం గారి యిల్లనీ ఆయన చనిపోయి దాదాపు ఆరు సంవత్సరాలౌతుందనీ ఆ యింట్లో ప్రస్తుతం అతని భార్య, పదేళ్ళ పిల్లాడు మాత్రమే వుంటున్నారనీ అతను యింతకు ముందే విని వున్నాడు.

అతని హృదయంలో ఆమె యింటికి వెళ్ళాలా, వద్దా అనే సందిగ్ధత!

కొన్ని క్షణాల తర్వాత

అతనొక స్థిర నిశ్చయానికొచ్చాడు.





# సోనమ్ పిచ్చిప్రేమ

(ప్రేమ వ్యవహారాలు అనేవి చాలా కాన్ఫిడెన్షియల్. అందరికీ చెప్తే అవి కాన్ఫిడెన్షియల్ ఎలా అవుతాయి? అయినా చెబుతాను. నాకో కోరికవుంది పిచ్చికోరిక. ప్రేమకోరిక. అదేమిటంటే నా ప్రియుడు తన ప్రేమను నాకు చెప్పాలంటే లిబర్టీ ఆఫ్ స్టాచ్యూ మీదనుంచి దూకాలి. ఆఫ్‌కోర్స్- చివరి నిమిషంలో అతన్ని నేను కాపాడుకుంటాను. చావబోతున్న ఆ క్షణంలో వున్న ఆనందపు అంచుల్ని చూపిస్తాను అంటుంది సోనమ్.

అన్వీ

❊ ❊ ❊

పల్లెటి రాత్రి వేళ:

తొమ్మిది కావటానికింకా అయిదు నిముషాల టైముంది.

జడ్సన్ రూం లాక్ చేసి బయలుదేరాడు.

మెన్స్ హాస్టలుకీ, స్టాఫ్ క్వార్టర్స్‌కీ మధ్య వున్న దూరాన్ని పది నిముషాల్లో పూర్తి చేసి ఆమె యింటికి చేరుకున్నాడు.

జడ్సన్ రాకకోసమే ఎదురు చూస్తున్న ఆమె జడ్సన్‌ని చూడగానే సంతోషంతో లోపలికి ఆహ్వానించింది.

ఆమె చూపించిన చెయిర్లో కూర్చున్నాడు జడ్సన్. అతని కెదురుగా మరో చేయిర్లో కూర్చుందామె.

జడ్సన్ పరీక్షగా చూశాడామె వైపు....

ముప్పది ఏళ్ళుంటాయేమో తెల్లగా చంద మామలా వుంది. చెరగని చిరునవ్వు ఆమెకి మరింత అందాన్ని తెచ్చి పెట్టినా చెరిగిన బొట్టు ఆమె జీవితాన్ని అద్దంలా ప్రతి బింబిస్తోంది.

ఆనందానికీ, విషాదానికీ మధ్య లింకు కుదర్చలేక జడ్సన్ స్తబ్ధుగా వుండి పోయాడు.

"ఎన్నాళ్ళ నుండి మురళి వాయిస్తున్నారండీ?" ముందుగా ఆమె అడిగింది గదిలో నిండుకున్న నిశ్శబ్దాన్ని కత్తిలా నరికేస్తూ.

"ఏడేళ్ళ నుంచీ"

చెప్పాడు జడ్సన్.

"నిన్న సిరివెన్నెల చాలా చక్కగా వాయించారండీ!"

"థాంక్సండీ!"

"ఆ పాట విన్న దగ్గర్నుంచీ ఎందుకో నాకుమీతో మాట్లాడాలనిపించిందండీ. అందుకే ధైర్యం చేసి మీకు కబురు పంపించాను. మీరు వస్తారో, రారో అనుకున్నాను నా అదృష్టం మీరు వచ్చారు"

జడ్సన్ ఏం మాట్లాడలేదు. కాస్త యిబ్బందిగా చేయిర్లో కదిలాడు.

ఒక్క నిముషం అంటూ ఆమె లోపలికి వెళ్ళింది.

ఒద్దనుకుంటూనే ఆమె నడకని గమనించాడు జడ్సన్.

రాయంచలు కూడా యింత చక్కని వయ్యారాన్ని ఒలికించలేవేమోనని అనుకున్నాడు.

ఆమె వచ్చింది....

ఆమె చేతిలో ఎన్నో ఏళ్ళ క్రితం చేయబడ్డ మురళి వుంది.

ఈ సారి ఆమెని కాక ఆమె చేతిలోని మురళిని చూస్తూ వుండిపోయాడు జడ్సన్.

ఆ మురళి నెంతో ప్రేమగా చూస్తూ చెప్పిందామె-

హైస్కూల్లో చదువుకునేటప్పుడు నేను కూడా మురళి వాయించేదాన్నండీ! పెళ్ళయిన తర్వాత మావారి కిష్టం లేక మానేశాను. ఆయన పోయిన తర్వాత అసలా విషయమే మర్చిపోయాను. నిన్న మీ పాట విన్న తర్వాత గానీ నేను కూడా ఒకప్పుడు ఫ్లూట్ ఆర్టిస్ట్‌నే నన్న విషయం నాకు గుర్తుకు రాలేదండీ. గుర్తుకొచ్చిన తర్వాత అప్పటి సంఘటనలు జ్ఞాపకాల పొరల్లోంచి ఒక్కొక్కటీ బయట పడుతుంటే ఒక్కో దాన్ని నేనూ ఒక్కో అనుభూతిని యిస్తూ వుంటే యింతటి ఆనందాన్ని నాకు అందించిన మీతో ఒక్కసారైనా మాట్లాడాలనీ మళ్ళీ మరొక్కసారి మీ పాట వినాలని అనిపించిందండీ! అందుకే మా అబ్బాయి చేత మీకు కబురు పంపించాను"

ఆమె మాటలు విన్న జడ్సన్‌కి చాలా సంతోషమేసింది. తనేదో తమాషాగా నేర్చుకున్న ఫ్లూట్ ఒక వ్యక్తికి యింతటి ఆనందాన్ని తెచ్చి పెడుతుందనుకోలేదు!

ఆమె చేతిలోని మురళి అందుకున్నాడు.

ఆ మురళి మీద గంగ అనే అక్షరాలు చక్కగా చెక్కబడి వున్నాయి.

"మీ పేరు గంగా?" అడిగాడా అక్షరాల్ని చూస్తూ. అవునన్నట్లు తలూపిందామె.

"మీ కిష్టమైన పాటొకటి చెప్పండి. వేస్తాను" అన్నాడు.

"యిక్కడైతే పక్క వాళ్ళకి డిస్టర్బెన్స్‌గా వుండొచ్చు. మీరేమీ అనుకోకపోతే అలా బయటికి వెళ్దామా?" ఒక్కో పదాన్ని తూచి తూచి మాటాడిందామె.

ఈ సారి మాత్రం జడ్సన్ ఎక్కువ సేపు ఆలోచించలేదు.

"సరే పదండి" అన్నాడు వెంటనే.

తలుపులు దగ్గరగా వేసిందామె.

యిద్దరూ బయటికి నడిచారు,

అయిదు నిముషాల వారి నడక స్టాఫ్ క్వార్టర్స్‌ని కాస్త దూరం చేసింది.

"యిక్కడ కూర్చుందామా?" అడిగిందామె పేర్చినట్లున్న బండరాళ్ళ గట్టును చూపిస్తూ.

సరేనంటూ ఓ బండరాయి మీద కూర్చున్నాడు జడ్సన్. అతని ఎదురుగా మరో బండరాయి మీద ఆమె కూర్చుంది.

వారిద్దరి చుట్టూ....

చల్లని వెన్నెల:

అతి చల్లని గాలి!


అంతు తెలియని నిశ్శబ్దం!

ఆ నిశ్శబ్దాన్ని ఒకింత భంగ పరుస్తూ అడిగాడు జడ్సన్ "చెప్పండి మీ కిష్టమైన పాటేమిటో?"

"పదహారేళ్ళ వయసులో సిరిమల్లె పువ్వా అన్న పాట" చెప్పిందామె.

జడ్సన్ చేతిలోని మురళి మరోసారి జీవం పోసుకుంది.

అతని గుండెల్లోతుల్లో నుంచి పెదవుల గుండా వస్తున్న గాలి ఆ మురళి అణువణువూ



పలకరిస్తోంది. ఆ పలకరింపుతో ఎన్నో ఏళ్ళ నుంచి మౌనంగా వుండిపోయిన మురళి గొంతెత్తి తియ్యగా పాడుతోంది....

ఆ రాగం లోని మెత్తదనానికి వెన్నెల కూడా తెల్లబోతోంది! ఆమె మౌనంగా వింటోంది..

ఆ రాగాన్ని వింటున్న కొద్దీ ఆమెలో ఆమెకే తెలియని అనుభూతి—

కృష్ణవేణీ తరంగా మొకటి అరిపాదాన్ని చల్లగా తాకి పోతున్నట్లూ....

చందమామలో నుంచి చిన్న ముక్క జారి బుగ్గల మీద మృదువుగా కదులుతున్నట్లూ....

మతి మెత్తని నెమలి పింఛంతో మృదంగా గుండెల్ని స్పృశిస్తున్నట్లు....

ఆమె పదనంతో—

ఎన్నాళ్ళ నుంచో దాగివున్న కోరిక యీనాటికి తీరిందన్న సంతృప్తి!

ఆ చల్లని వాతావరణానికి....

అంతవరకూ నెలకొన్న నిశ్శబ్దం పట్టు చీరయితే

ఈ మురళీనాదం దాని అంచు!

ఆ రసాస్వాదనలో....

ఒకరి మీద ఒకరికి కలిగిన అభిమాన సాగరంలో....

ఆలా ఎంతో సేపు!!

❋ ❋ ❋

మెల్లగా లేచారిద్దరూ



## సహనటుని పాత్ర కటింగ్

ఇటీవల విడుదలై దిగ్విజయంగా ప్రదర్శింపబడుతున్న "తేజాబ్"లో చంకీపాండే నటించిన మంచి సన్నివేశాలన్నింటినీ అనిల్ కపూర్ కట్ చేయించాడని కొందరి వ్యాఖ్య. దర్శకుడు చంద్ర నిర్ణయం ప్రకారమే ఆ సన్నివేశాలు తొలగించారే తప్ప నాకే పాపం తెలియదంటున్నారు అనిల్.

ఎ.

మరో అయిదు నిముషాల్లో ఆమె యిల్లు చేరుకున్నారు.

"యిక వెళ్తానండీ! యిప్పటికే చాలా టైమయ్యింది" చెప్పాడు జిడ్సన్.

"నా మాట మన్నించి యింతసేపూ నాతో గడిపినందుకు మీకు చాలా థాంక్సండీ! యిక పోతే నాదో చిన్న అభ్యర్థన నా గుర్తుగా ఈ మురళి మీ దగ్గరుంచుకోండి. ఎప్పుడైనా ఈ మురళితో పాట పాడటం జరిగితే అప్పుడు మాత్రం నన్నోసారి గుర్తుకు తెచ్చుకోండి. గుండెల్లోని అభిమానమంతా ఆమె గొంతులో ప్రతిధ్వనిస్తోంది.

మెల్లగా అందుకున్నాడా మురళిని

దాని మీద నున్న గంగ అన్న అక్షరాల్ని కొద్దిసేపు తదేకంగా చూస్తు వుండిపోయాడు.

అతని గుండెల్లో....ఆమె మీద ప్రేమో అభిమానమో ఆరాధనో తెలియని ఏదో తాపం!

చటుక్కున ఆమె అరచేయి అంటీ అంటనట్లుగా మెత్తగా ముద్దు పెట్టుకున్నాడు!!

ఈ హఠాత్పరిణామానికి ఆశ్చర్యపోయిందామె.

ఆ ఆశ్చర్యం నుండి తేరుకోక ముందే చెప్పాడు "మురళి వేసేటప్పుడే కాదు నా జీవితంలో ప్రతి క్షణమూ మిమ్మల్ని గుర్తు పెట్టుకుంటానండీ!"


ఆమె ఆశ్చర్యం నుండి తేరుకునేటప్పటికి ఆమెకి అంత దూరంలో జిడ్సన్ వెళ్ళిపోతూ కన్పించాడు.

అతని ప్రతి అడుగులోనూ అణువులోనూ రసగంగ నిండి వుంది!

అది

జీవితాంతమూ పొంగి పొరలుతూనే వుంటుంది!! ●

స్పోర్టూన్స్. NVS Manyam



## కలియుగ 'సీతారాములు' పెళ్ళాడారా!



"రామాయణ్" టి.వి. సీరియల్ పుణ్యమా అని దీపికా, అరుణ్‌గోవిల్ సీతా రాములుగా నేడు ఎంతో పాపులర్ అయ్యారు. చిన్న తెరపై వెలిసిన వీరి అనుబంధం, నిజ జీవితంలోకి దారి తీసిందని వినికిడి. తాజా సమాచారం ప్రకారం అరుణ్‌గోవిల్, దీపికా గత నెలలో, గోవిల్ సొంత ఇంటిలో రహస్యంగా వివాహం చేసుకున్నారని ఆశ్చర్యం కలిగించే సమాచారం తెలిసింది.

ఈ "సీతా రాముల" వివాహం అందరినీ ఆశ్చర్యంలో ముంచడానికి కారణం- మొన్నటి వరకు సంజయ్ (భరతుడు) దీపికా ప్రేమాయణం సాగిస్తున్నారని, వారు రామాయణ్ సీరియల్ ముగిందాక పెళ్ళి చేసుకోబోతున్నారని వదంతి ఉండేది. మరి వీరి ప్రేమకు తెరపడి అరుణ్‌గోవిల్-దీపికా ప్రేమాయణం ఎప్పుడు ప్రారంభం అయిందనేది అంతుపట్టని విషయం.

అరుణ్ గోవిల్ భార్య లేఖ భర్త నుండి విడిపోయి ప్రస్తుతం కాన్పూర్‌లో వుంటోంది. తన భర్త (కలియుగ రాముడు) గోవిల్ దీపికను పెళ్ళి చేసుకున్నాడని ఆమెకు ఇంకా తెలియదని పరిశ్రమలో భావిస్తున్నారు.

—డి. శేషాద్రి